ఆంధ్రజ్యోతి విజయనగరం జిల్లా వార్తలు

శుక్రవారం 2 ఏప్రిల్ 2021 7

# కేంద్రీయ విద్యాలయంలో అడ్మిషన్లు ప్రారంభం

**విజయనగరం రింగురోడ్డు, ఏప్రిల్ 1:** నగరంలో బాబామెట్టలోని కేంద్రీయ విద్యాలయంలో ప్రవేశాలకు ఈ నెల 19వరకూ దరఖా స్తులు స్వీకరించనున్నట్లు ప్రిన్సిపాల్ జి.శ్రీనివాసులు గురు వారం తెలిపారు. 1వ తరగతిలో 80 సీట్లకు గాను, 20 సీట్లను ఆర్‌టీఈ చట్టం ప్రకారం ఎస్సీ కేటగిరీలో 15 శాతం, ఎస్టీ కేటగిరీలో 7.5 శాతం, ఓబీసీలో 27 శాతం సీట్లు రిజర్వు చేసినట్టు పేర్కొన్నారు. ఆన్ లైన్‌లోనే దరఖాస్తు చేసుకోవాలని, ఇతర వివరాలకు కేవీఎస్.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్ చూడాలని సూచించారు.